నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.com
http://nirbhayavaartha.com

# నిర్భయవార్త
## తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY

**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న "నిర్భయవార్త" తెలుగు దినపత్రికకు జర్నలిజంపై ఆసక్తి కలిగి, అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్‌సి ఇంచార్జీలు మండలాల వారిగా విలేకరులు కావలెను.
సంప్రదించండి
సెల్ : 7799013939

సంపుటి :12 సంచిక :311 రంగారెడ్డి | శుక్రవారం 06 మార్చి 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00
Circulated To : ★ Hyderabad ★ Ranga Reddy ★ Nizamabad ★ Warangal ★ Mulugu ★ Shadnagar ★ Yadadri ★ Nalgonda ★ Karimnagar ★ Khammam ★ Medak ★ Sangareddy ★ Siddipet ★ Medchal ★ Jagityal ★ Vemulawada



# రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నామినేషన్

కార్యక్రమానికి హాజరైన మంత్రులు



- సీఎం రేవంత్‌తో కలిసి మూడో సెట్ నామినేషన్ దాఖలు
- రెండో స్థానానికి ఎవరైనా నామినేషన్ వేస్తే ఎంఐఎం సపోర్ట్ మస్ట్

హైదరాబాద్, మార్చి 05 నిర్భయవార్త ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు.దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. దీంతో వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేశారు.

# హైదరాబాద్ టోలీ-చౌకీలో భవనం పైనుంచి పడి ఇద్దరి మృతి



హైదరాబాద్, ఫిబ్రవరి 05 నిర్భయవార్త ప్రతినిధి : నగరంలోని టోలీచౌకీలో ఘోర ప్రమాదం జరిగింది. అల్ హస్నాత్ కాలనీలో భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గోవా కర్రలు కూలిపోవడంతో పైనుంచి కిందపడి ఇద్దరు కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన వారు శ్రీకాకుళం జిల్లాకు చెందిన తిరుపతి రావు, అది నారాయణగా గుర్తించారు. గాయపడిన వారు శ్రీకాకుళానికి చెందిన ఆర్.రమేష్, ఒడిశాకు చెందిన ఏం.రమేష్, బండ్లగుడాకు చెందిన లాల్ అహ్మద్‌గా గుర్తించారు. గాయపడ్డ వారిని లంగర్ హౌస్‌లోని ఆలివ్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన పోలీసులు. భవనం పక్కనే ఆటోలో ఉన్న వారిపై గోవా కర్రలు పడటంతో అందులో ఉన్నవారు కూడా గాయపడ్డట్లు సమాచారం. భవన నిర్మాణం కోసం కట్టిన గోవా కర్రలపై నిలబడి పనులు చేస్తుండగా ఒక్కసారిగా కర్రలు కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయని గుర్తించిన జీహెచ్‌ఎంసీ అధికారులు యజమానికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఆంక్షలు

శ్రీనగర్ ఫిబ్రవరి 05 నిర్భయ వార్త : పాక్షిక ఆంక్షలతో కాశ్మీర్‌లో ప్రజా జీవనం స్థంభించిం ది. వరుసగా ఐదవరోజైన గురువారం కూడా కొన్ని ప్రాంతాల్లో ఆంక్షలు కొనసాగుతున్నాయి. అమెరికా-ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ హత్యకు వ్యతిరేకంగా కాశ్మీర్ వ్యాప్తం గా నిరసనలు చెలరేగిన సంగతి తెలిసిందే. దీంతో సోమవారం నుండి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆంక్షలు విధించారు. శనివారం వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించారు. పరిస్థితిని




సాధారస్థితికి తీసుకువచ్చే చర్యల్లో భాగంగా బుధవారం ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాగం, పౌర సంఘాల ప్రతినిధులు, మత పెద్దలతో అత్యవసర సమావేశమైనట్లు అధికారులు తెలిపారు. గురువారం కూడా అనేక ప్రాంతాల్లో ఆంక్షలు విధించినట్లు నిరసనకారులు గుమిగూడకుండా నగరవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పోలీసులు, పారామిలటరీ సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని మోహరించినట్లు ప్రకటించారు. లాల్‌చౌక్ నగర కేంద్రంలోని ఐకానిక్ ఘంటాఘర్ నిషిద్ధ ప్రాంతంగా కొనసాగుతోంది. ఆదివారం ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున భద్రతా దళాలను మోహరించింది.



## 48 గంటల్లో
# 9 యూఎస్ బేస్ లు ధ్వంసం

టెహ్రాన్, ఫిబ్రవరి 05 నిర్భయవార్త : అమెరికా బేస్ లే లక్ష్యంగా ఇరాన్ దాడులకు దిగింది. కేవలం మానవ రహిత డ్రోన్లను ప్రయోగిస్తూ అమెరికాకు చుక్కలు చూపించింది. యుద్ధం ప్రారంభమైన కేవలం 48 గంటల వ్యవధిలో 9 అమెరికన్ ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసినట్టు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఈ ఎయిర్ బేస్ లన్నీ గల్ఫ్ దేశాల్లో ఉండటం గమనాహం. యూఏఈలో రెండు, బహ్రెయిన్, ఖతార్, ఇరాక్ లో ఒక్కోటి, కువైట్ లో నాలుగు ఎయిర్ బేస్ లు ఉన్నాయి. శాటిలైట్ ఇమేజెస్ ద్వారా డ్రోన్లతో ఇరాన్ విరుచుకు పడింది. ఈ దాడుల్లో ఎన్ఎస్ఏ బహ్రెయిన్ ధ్వంసం కావడంతో అమెరికన్ భద్రతా వ్యవస్థలోని శాటిలైట్ కమ్యూనికేషన్స్ దెబ్బతిన్నాయి. అదే విధంగా

### ధ్వంసమైన ఎయిర్ బేస్ లు ఇవే


- అల్ ధఫ్రా ఎయిర్ బేస్, యూఏఈ
- పోర్ట్ ఆఫ్ జెబెల్ అలీ, యూఏఈ
- ఎన్ఎస్ఏ బహ్రెయిన్ (శాటిలైట్ కమ్యూనికేషన్లు ధ్వంసం)
- అల్ యుదెయిద్ ఎయిర్ బేస్, ఖతర్
- షుఅయిబా, కువైట్ (ఇక్కడ ఆరుగురు అమెరికన్ సైనికులు హతమయ్యారు)
- అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్, కువైట్
- క్యాంప్ అరిఫ్జాన్, కువైట్
- క్యాంప్ బుయెరింగ్, కువైట్
- ఎర్బిల్ ఎయిర్ పోర్ట్, ఇరాక్

దాడిలో ఆరుగురు అమెరికన్ సైనికులు మృతి

## గాంధీ సరోవర్ పేరుతో
# ప్రజల ఇండ్లు కూలగొడుతుండ్రు

హైదరాబాద్, ఫిబ్రవరి 05 నిర్భయవార్త ప్రతినిధి :

- మా ప్రభుత్వ హయంలో నిర్మించిన 35 ఎస్టీపీ ప్లాంట్లతో మూసీ వాటర్ శుద్ధి చేసుకోవచ్చు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నాగోల్ ఎస్టీపీ ప్లాంట్ సందర్శన
- మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టేందుకు సిద్ధమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఫలితంగా 11 వేల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్, సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, వాణి దేవిలతో కలిసి నాగోల్ ఎస్టీపీ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ

ట్లను నిర్మించామని, వాటితో మూసీ వాటర్ ను శుద్ధి చేసుకోవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయంలో మూసీ శుద్ధి కోసం ఎస్టీపీ ప్లాంట్లను నిర్మిస్తే ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందలేదన్నారు. రూ.5 వేల కోట్లతో గాంధీ సరోవర్ నిర్మించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించా


ర్ విగ్రహం కడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సందర్శనార్థం అందుబాటులోకి తేవడం లేదని విమర్శించారు. గాంధీ సరోవర్ పేరుతో మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఇండ్లను కులగొడుతున్నారని, అక్కడి ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని

నిర్భయవార్త
సంపాదకీయం
శుక్రవారం 06, మార్చి 2026

# పెట్రో భయాలు!

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. చర్చలు జరుగుతున్న వేళ అనూహ్యంగా అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి ప్రస్తుతం గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) దేశాలంతటా వ్యాపించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, మంగళవారానికి పది డాలర్లపైన పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల (2 బిలియన్ డాలర్లు) అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024–25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం నాడు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40–45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. ఈ పరిణామాల నేపథ్యంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అమెరికా ఒత్తిడికి లొంగి, తక్కువ ధరకు లభించే రష్యా చమురు దిగుమతులను భారీగా తగ్గించేందుకు అంగీకరించిన విషయం తెలిసిందే. దీంతో రష్యా నుండి రోజుకు సుమారు 20 లక్షల బ్యారెళ్ల మేరకు వచ్చే దిగుమతులు 10 లక్షల బ్యారెళ్లకు తగ్గాయి. అమెరికాకు ఇచ్చిన హామీ ప్రకారం రానున్న రోజుల్లో దీనిని మరింతగా తగ్గించాల్సి ఉంది. ఈ నిర్ణయంపై అప్పట్లో ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తినా కేంద్రం పట్టించుకోలేదు. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి.

# అమెరికాకు లాభం...!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అమెరికా భారత్ ద్వైపాక్షిక అగ్రిమెంటు కుదిరిందని ఏకపక్షంగా ప్రకటించారు. దానిపై మన ప్రధానమంత్రి నోరు విప్పడం లేదు. ఇది అమెరికాకు లొంగుబాటును తెలియజేస్తుంది. ఒకవైపు పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా పార్లమెంటుకు సైతం చెప్పకపోవడం దారుణం. ఈ ఒప్పందం అమెరికాకు మంచి లాభదాయకమని, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు, 140 కోట్ల ప్రజల భారత మార్కెట్ దొరికిందని, అమెరికా వస్తువులను, పంటలను అమ్ముకోవడానికి, ప్రజా ధనాన్ని అమెరికాకు తరలించుకు పోవడానికి మంచి అవకాశమని అమెరికా వ్యవసాయ శాఖ కార్యదర్శి బ్రూక్ రోలిన్ హర్షం ప్రకటిస్తున్నారు. కాకపోతే మన వాణిజ్యమంత్రి పీయుష్ గోయల్ మాత్రం వాస్తవాలు చెప్పకుండా పిల్లిమొగ్గలు వేస్తున్నారు. ఆయన మాటలు అమెరికాకు లొంగుబాటును తెలియజేస్తున్నాయి. ఇది మన భారతదేశానికి అవమానకరం. మన రైతాంగానికి నష్టదాయకం. ఈ అగ్రిమెంట్లో మూడు ప్రధాన అంశాలు ఉన్నాయి. 1. అమెరికా నుండి దిగుమతి చేసుకునే పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయ సరుకులపై ఆంక్షలు తొలగించాలి. సుంకాలు పూర్తిగా తొలగించాలి. 2. రష్యా నుండి చౌకగా లభ్యమయ్యే ముడి చమురు కొనడం మానివ్వయాలి 3. అమెరికా నుండి ఏటా 9.1 లక్షల కోట్ల విలువైన విమాన, ఇంధన ఉత్పత్తులు, విలువైన లోహాలు, వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవాలి. ఈ ఒప్పందం ప్రకారం మన దేశం దిగుమతి చేసుకునే పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగిస్తారు. గోధుమలు, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు, కూరగాయలు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, పాల పదార్థాలు దిగుమతి అవుతాయి. అమెరికాలో ప్రతి రైతుకు సగటున 21 లక్షల 56 వేల రుపాయలు సబ్సిడీ ఇస్తారు. మన దేశంలో రైతులకు ఇస్తున్న సబ్సిడీలు రూ. 20 వేలు మాత్రమే. అది కూడా కౌలు రైతులకు ఇవ్వటం లేదు. రైతులు చెల్లిస్తున్న పన్నుల లెక్క తీస్తే రైతులే ఎదురు చెల్లిస్తున్నారు. మన రైతులు అమెరికా చౌక దిగుమతులతో పోటీ పడలేరు. పత్తి, గోధుమ పాడి ఉత్పత్తులతో మన దేశం స్వయం సమృద్ధి కలిగి ఉంది. అయినా అవన్నీ దిగుమతి అవుతాయి. చౌకగా వచ్చే అమెరికా పంటలతో మన రైతుల పంటల ధరలన్నీ పడిపోతాయి. ఉదాహరణకు గత సీజన్‌లో పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం పన్ను తగ్గించడంతో కంపెనీలన్నీ అమెరికా పత్తిని దిగుమతి చేసుకొని మన రైతులు దగ్గర మద్దతు ధర కన్నా క్వింటాలుకు రూ. 2 వేలు తక్కువకు కొన్నారు. మన పత్తి రైతాంగం అప్పులపాలయ్యారు. ఈ అగ్రిమెంట్ అమలులోకి వస్తే మన దేశంలో పంటలు పండించే 11 కోట్ల రైతుల కుటుంబాలు, పాడిపై జీవించే 9 కోట్ల కుటుంబాలు దివాళా తీయాల్సిందే. ఈ ఒప్పందం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి అయ్యే పంటల పైన, వస్తువుల పైన, 2.5 శాతంగా ఉన్న పన్నులు 18 శాతం పెరుగుతాయి. అక్కడ పన్నులు పెరగడంతో ఇక్కడ ఎగుమతి దిగుమతి వ్యాపారులు ధరలు తగ్గించివేస్తారు. గత ఏడాది సుంకాలు పెరిగాయనే పేరుతో మనం ఎగుమతి చేసే మిరపకాయలు, రొయ్యలు, పొగాకు, శనగలు, మామిడి గుజ్జు ధరలు ఎలా పడిపోయాయో తెలిసిందే. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఒప్పందం ప్రకారం మన దేశం రష్యా నుండి ముడి చమురు దిగుమతి చేసుకోరాదు. అమెరికా నుండి దిగుమతి చేసుకోవాలి. అమెరికా ముడి చమురు 20 శాతం ధర ఎక్కువ. దీనివల్ల పెట్రోల్, డీజిల్ ఆయిల్ ధరలు పెరిగిపోతాయి. ఫలితంగా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ స్ప్రేయర్లు, అన్నిటి ఖర్చులు, అద్దెలు పెరిగిపోతాయి. రవాణా చార్జీలు పెరిగిపోతాయి. మన రైతాంగానికి పెట్టుబడి పెరిగి వ్యవసాయం మరింత భారంగా మారుతుంది. ఇప్పటికే మన ప్రభుత్వం యూరోపియన్ యూనియన్ తోను, బ్రిటన్ తోను ఒప్పందాలు చేసుకుంది. ఆ అగ్రిమెంట్లు ప్రకారం ప్రాసెసింగ్ ఆహార వస్తువులపై పన్నులు పూర్తిగా తొలగించారు. గొర్రె మాంసంపై పన్ను పూర్తిగా తొలగించారు. పండు,?ల కూరగాయలు, చింతపండు, మామిడికాయలు, మామిడి గుజ్జు, అరటిపళ్ళు, యాపిల్ పళ్ళు, సీతాఫలాలు, పుచ్చకాయలు, కోకో, బీన్స్, మొక్కజొన్న, బియ్యపు నూక, తేనె తదితర వస్తువులన్నీ దిగుమతులలో ఉన్నాయి. కార్పొరేట్ కంపెనీలు అమెరికాకు మాత్రమే పరిమితం కాదు. పెట్టుబడిదారీ దేశాలన్నిటిలో బ్రాంచీలు, భాగస్వామ్యాలు కలిగి ఉంటాయి. ఎక్కడైనా, ఎప్పుడైనా వారంతా దేశాలను దోచుకోవడానికి ఏకమవుతుంటారు. ఈ అన్ని దేశాల నుండి ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు వచ్చి పడితే మన రైతాంగం పరిస్థితి ఏమిటి? ఇప్పటికే పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పులు పాలై ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్యలపాలవుతున్నారు. అమెరికా యూరోపియన్ యూనియన్ దేశాల దిగుమతుల వల్ల మన దేశ పరిశ్రమలకు ఏమైనా లాభమా అంటే అదీ లేదు. మన గార్మెంట్ పరిశ్రమ అమెరికా పత్తితో తయారుచేసిన బట్టలనే ఎగుమతి చేయాలని అంటున్నారు. ఆటోమొబైల్ దిగుమతులపై పన్నులు 110 శాతం నుండి 40 శాతం తగ్గించారు. దిగుమతుల ఫలితంగా మన పరిశ్రమ మనుగడ కష్టంగా మారుతుంది. ఎథనాల్‌పై పన్ను 150 శాతం నుండి 40 శాతానికి తగ్గించారు. దిగుమతుల వల్ల మన చెరుకు పరిశ్రమ దెబ్బతింటుంది. మన దేశంలో ఆటోమొబైల్, చక్కెర, వస్త్ర పరిశ్రమలు మూతబడతాయి. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాక పోగా ఉన్న ఉద్యోగాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. మన ప్రభుత్వం అమెరికా యూరోపియన్ యూనియన్ దేశాల కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులు స్వేచ్ఛగా అమ్ముకోవటం కోసం మార్కెట్లు చట్టాన్ని సవరించింది. కార్పొరేట్ కంపెనీలు ఎక్కడో ఒక చోట రిజిస్ట్రేషన్ చేసుకొనే వెసులుబాటు కల్పించింది. దేశమంతటా అన్ని మార్కెట్లలో వ్యాపారం సాగించుకోవచ్చు. ఆ యా కంపెనీల వస్తువుల నాణ్యతకు మన దేశపు సర్టిఫికేషన్ అవసరం లేదు. వారి స్వయం సర్టిఫికేషన్ ఉంటే చాలు. ఇప్పటివరకు విత్తన కంపెనీలు నాసిరకం విత్తనాలు లేదా క్రిమిసంహారకాలు సరఫరా చేస్తే కేసు పెట్టడం, నష్టపరిహారం రాబట్టడం ఉన్నది. ఆ నిబంధనలను ఇప్పడికే మన ప్రభుత్వం సడలించింది. అమెరికన్ కంపెనీలు మన సహకార సంఘాలలో ఎఫ్‌పిఓల లోను వారి ఏజెంట్లను రిక్రూట్ చ్ఛయవచ్చు, చైర్మన్లుగా చేయవచ్చు. అందుకు అనుకూలంగా మన కేంద్ర ప్రభుత్వం మార్కెట్ల చట్టాన్ని, విత్తన చట్టాన్ని, సహకార చట్టాలను సవరించింది మన వ్యవసాయ రంగాన్ని అమెరికన్ కంపెనీలకు హారతి పళ్ళెంలో పెట్టి ఇవ్వటానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ విధానాలను అడ్డుకట్ట వేయాల్సి ఉంది. ద్వైపాక్షిక అగ్రిమెంట్‌పై మన దేశాన్ని సంతకం చేయనీయకుండా ఒత్తిడి చేయాల్సి ఉంది. అందుకుగాను గ్రామ గ్రామాన రైతులందరూ పోరాటానికి సంసిద్ధం కావాల్సిన అవసరం ఉంది.

# ఇద్దరు విలన్ల మధ్య అంతిమ యుద్ధం

చరిత్ర చూస్తే ఇరాన్‌లో ఖమేనీ అస్తిత్వానికి ఏర్పాట్లు చేసిందే అమెరికా. అమెరికాతో దోబూచులాడబట్టే ఖమేనీ ఎదిగాడు! డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్ మీద గార్డియన్, బీబీసీ చేసిన రీసెర్చ్ మేరకు-- మిలిటరీ తిరుగుబాటు మళ్లీ జరగకుండా అమెరికాతో ఖమేనీ నిగూఢ ఒప్పందం చేసుకున్నాడు, ఆ మేరకు 1979లో ఇరాన్‌కు తిరిగి వచ్చి నాయకుడు కాగలిగాడు. ఇవి గ్లోబల్ పాలిటిక్స్. ఇవి మన దేశ రాజకీయాల కంటే అసహ్యంగాను ఆశ్చర్యకరంగానూ ఉంటాయి. ఇజ్రాయెల్ శత్రువైన హమాస్‌కు స్థావరాన్ని ఇచ్చి, రక్షణ కల్పించిన దేశం ఖతార్. ఇప్పుడు ఇదే ఖతార్‌పై ఇజ్రాయెల్ ఆజన్మశత్రువు ఇరాన్ దాడి చేసింది. ఇజ్రాయెల్‌కు యుద్ధ భాగస్వామి అయిన అమెరికా అదే ఇజ్రాయెల్ శత్రుదేశమైన ఖతార్‌లో తన ఎయిర్ బేస్ పెట్టుకుంది. ఇప్పుడు దాని మీద ఇరాన్ దాడి చేసింది. ఇవన్నీ గ్లోబల్ పెత్తనం కోసం రకరకాలుగా ఏర్పడే సమీకరణాలు. దీన్ని గ్లోబల్ పాలిటిక్స్‌లో భాగంగా కాక ముస్లింల మీద దాడిగా చూసేవాళ్ళు గమనించాల్సింది ఏమిటంటే, అమెరికా--ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ జరిపిన దాడులన్నీ ముస్లిం దేశాలైన ఖతార్, బహ్రెయిన్, దుబాయ్‌లపైనే! 1965లో ఖమేనీ ఇరాక్‌లో తల దాచుకుంటే అక్కడి నుంచి వెళ్ళగొట్టింది ఇంకో అమెరికా వ్యతిరేక ముస్లిం నాయకుడు సద్దాం హుస్సేన్. సద్దాం హుస్సేన్ తరిమేస్తే ఖమేనీ తలదాచుకున్న దేశం ఫ్రాన్స్. అలా ఒక సెక్యులర్ దేశం మాత్రమే ఖమేనీకి గూడు కల్పించింది. ఖమేనీకి బతకడానికి సెక్యులర్ దేశం కావాలి, పాలించడానికి మాత్రం మత ఛాందసదేశం కావాలి. అలానే గమనిస్తే-- ప్రపంచంలో ముస్లింలు అధికంగా వలస వెళ్ళిన దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండూ అమెరికా మిత్ర దేశాలే. ఎంత ద్వేషించినా ముస్లిం దేశాల నుంచి వలసపోయే వాళ్ళు సౌదీ, యూఏఈ తర్వాత ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికానే. ప్రపంచంలో, ఒకపక్క ద్వేషిస్తూనే మరోపక్క అక్కడే సెటిల్ అవ్వాలని కలలు కనే దేశం ఏదన్నా ఉంటే అది అమెరికానే! ఈ ప్రపంచ పెత్తందారీ రాజకీయాలలో ఖమేనీని బలిపశువు అనుకోవటం సరికాదు. ఈ రాజకీయాలలో అతనూ ఒక ప్రధాన పాత్ర పోషించినవాడే. కుర్ద్‌లో సున్నీ ముస్లింల స్వయంప్రతిపత్తి కోసం జరిగిన తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవాడు ఖమేనీ. సెప్టెంబర్ 16, 2022న ఇరవై రెండేళ్ళ ఒక అమ్మాయిని కేవలం హిజాబ్ సరిగా వేసుకోలేదన్న కారణంగా చంపించినవాడు. పూర్తి షరియా 'లా' రూపొందించి మహిళల స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిన ఘనుడు. 'జాన్, జిందగీ, ఆజాదీ' నినాదాలతో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చూసి విఫలమైనవాడు. ఒక్క సంవత్సరంలోనే ఈ తిరుగుబాటుకు సంబంధించి ఎన్నో కిడ్నాప్‌లు, అరెస్ట్‌లు, చిత్రహింసలు, హత్యలు చేయించాడు. గాజా యుద్ధంలో 75 వేల మందిని చంపడానికి ఇజ్రాయెల్‌కు రెండేళ్ళ పట్టింది. కానీ ఇరాన్ ఒక్క ఏడాదిలోనే స్వంత ప్రజలను 50 వేల మందిని చంపింది. అలాగని అక్కడ ఖమేనీని దేవుడిలా కొలిచేవాళ్ళు లేరని కాదు. ఎంత నియంతృత్వ పాలనలో అయినా ఆ నియంతను ఆరాధించే ప్రజలు ఉండనే ఉంటారు. హిట్లర్‌ను ఆరాధించిన ప్రజలూ అప్పట్లో లక్షల్లో ఉన్నారు. ఇదీ అంతే! ఇక అమెరికా విషయానికి వస్తే-- ఇరాన్ ప్రజలు ఖమేనీ నిరంకుశ పాలనలో ఎన్నో అగచాట్లు పడుతున్నారన్నది ఒక కారణంగాను; ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయన్నది రెండో కారణంగాను చూపించి ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై ఈ దాడి చేసింది. ఇరాన్ ప్రజల మీద అమెరికాకు ఎందుకంత గొప్ప ప్రేమ? ఒకప్పుడు 'మోస్ట్ వాంటెడ్'గా అమెరికా డిక్లేర్ చేసిన ×గా×గా టెర్రరిస్ట్ అహ్మద్ ఆల్ షరా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరియా కూడా నిరంకుశ పాలనలోనే ఉంది. అయితే ఈ నియంతను ట్రంప్ నిస్సిగ్గుగా 'బ్యూటిఫుల్ మేన్' అని అభివర్ణించి సిరియాపై ప్రేమ కురిపిస్తున్నాడు. ఛాందసవాద ముస్లిం నియంత పాలనలో ఉన్న సౌదీ అరేబియాతోనూ అమెరికా అచ్చిక బుచ్చికలాడుతుంది. కాబట్టి అమెరికా ఈ సందర్భంగా ఇరాన్ దేశ ప్రజల ఆకాంక్షలను గమనించి వారిని ఉద్ధరించడానికి ఇదంతా చేస్తున్నదని అనుకోవడానికి ఏమీ లేదు. ఇదో సాకు మాత్రమే. ఇక ఇరాన్ చేతిలో న్యూక్లియర్ బాంబు ఉందన్నది మరో కారణం. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద మాత్రమే ఉండాలి, ఇంక వేరే ఏ దేశం దగ్గర ఉండొద్దూ అనేది ఏ రకమైన న్యాయ సూత్రమో తెలీదు. ఇలాంటి ప్రశ్నలను ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు ఏవీ అడగవు. అణ్వాయుధాలే ఆందోళన అయితే-- రష్యా, నార్త్ కొరియా, ఇండియాలపై కూడా దాడి చేయాలిగా! అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ యుద్ధాన్ని ప్రపంచ ఉద్ధరణ కోసం చేస్తున్నట్టు చెప్పుకోవడంలో ఆత్మవంచన ఏమీ లేదు, కేవలం పరవంచన మాత్రమే ఉంది. ఇంతవరకు నియంతలు అన్న ఆరోపణతో అమెరికా ఆయా దేశ నాయకులను చంపేసిన తర్వాత అక్కడ ఎక్కడా స్థిరత్వం ఉన్న ప్రభుత్వం రాలేదు. కుక్కను చంపే ముందు దానిపై పిచ్చిది అన్న ముద్ర వేయాలనే సూత్రాన్ని అమెరికా నిర్మొహమాటంగా పాటిస్తుంది. ఈ ప్రపంచ రాజకీయాలలో ఒకరికి ఒకరు మిత్రులే! ఒకరికి ఒకరు శత్రువులే! ప్రజలు ఈ సామ్రాజ్యవాద, మత విస్తరణవాద రాజకీయాలను తమకు అనుకూలంగా మలచుకొని అడుగు ముందుకేస్తూ వెళ్ళాలి. అంబేద్కర్ ఈ దేశంలో దళిత రాజకీయాలు పరిచయం చేసినప్పుడు, ఇవి ఒక రాజకీయ చర్చ అని కూడా గమనించని ఈ దేశ నాయకుల మీదా, పార్టీల మీదా నమ్మకం పెట్టుకోకుండా బ్రిటిష్ వాళ్ళ దగ్గర తన ఎజెండాను చర్చకు పెట్టాకనే-- దళితులకు గాంధీ ఆలయ ప్రవేశం లాంటి రాజకీయ కార్యక్రమాలకు తావునిచ్చాడు.

# అంగన్వాడి కేంద్రాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి: భాగ్యనగర్ సర్పంచ్ హీరాలాల్



సింగరేణి, నిర్భయవార్త ప్రతినిది : సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా సెక్టార్ లావుడ్యాతండా అంగన్వాడీ కేంద్రం లో ఏ ఎల్ ఎం ఎస్ సి మీటింగ్ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో సీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ మాలతి మాట్లాడుతూ సెంటర్ పరిధిలోని ఉన్న ప్రతి ఒక్క గర్భిణీ, బాలింత అంగన్వాడి కేంద్రం కు వచ్చి భోజనం చేయాలని ప్రతి పిల్లవాడు ప్రీస్కూల్ కు హాజరు కావాలని ప్రీ స్కూల్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది. గ్రామంలో ఉన్న తల్లులు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని ప్రతి ఒక్కరు కూడా ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని చెప్పడం జరిగింది. అనంతరంసర్పంచ్కు ఆరోగ్య లక్ష్మి భోజనం అంగన్వాడీ కేంద్రంలో జరిగే సర్వీసెస్ గురించి మొత్తం వివరంగా తెలియపరచడమైనది. సీమంత కార్యక్రమంలో దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి ఆటపాటతో కూడిన విద్య బోధన అందించాలని మెనూ ప్రకారం ఆహారం అందించాలని అంగన్వాడీల ప్రాముఖ్యత గురించి వివరించండి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హీరాలాల్, ఉప సర్పంచ్ బిక్కు లాల్, సూపర్వైజర్ మాలతి కుమారి ,అంగన్వాడి టీచర్ సుజాత,ఆయ ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యసభ కాంగ్రెస్ అభ్యర్థులు సింఘ్వీ, నరేందర్ రెడ్డిలకు కవ్వంపల్లి అభినందనలు



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్:నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 : తెలంగాణ నుంచిరాజ్యసభకు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఖరారైన సిటింగ్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అంతే కాకుండా గురువారం వారు హైదరాబాదులో నామినేషన్లు దాఖలు చేయగా, ఈ కార్యక్రమంలోనూ రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభృతులతో కలిసి డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# వాణినికేతన్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు హంగామా




కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 : సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు హంగామా కొనసాగింది. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని విడిచి పెట్టాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు ఉత్తములుగా నిలుస్తారని పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పడం మంచి సంప్రదాయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, రాజు, సంతోష్, తిరుపతి, రాజు, శోభ, సుమంగళి, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, మౌనిక, రేణుక, స్వాతి, సునీతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు





# హైదరాబాద్( నాంపల్లి ) రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులను తనిఖీ చేసిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి







హైదరాబాద్ మార్చి 05 నిర్భయవార్త సిటీ బ్యూరో : కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈరోజు అనగా మార్చి 05, 2026న హైదరాబాద్ (నాంపల్లి) రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ; సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్; దక్షిణ మధ్య రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ఆర్‌ఎస్‌పి శ్రీ సందీప్ జైన్; దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎ. శ్రీధర్ మరియు ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. గౌరవ కేంద్ర మంత్రి స్టేషన్‌లోని నిర్మాణంలోనున్న ప్రదేశాలను సందర్శించి, అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా తెలుసుకున్నారు. స్టేషన్ భవన పనులు, బేస్‌మెంట్ పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియా మొదలైన వాటిని ఆయన పరిశీలించారు. పని ప్రదేశాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను కూడా ఆయన సమీక్షించారు. తరువాత, గౌరవ కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని అన్నారు. హైదరాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 327.27 కోట్ల వ్యయంతో నగర బ్రాండ్ ఇమేజ్‌కు అనుగుణంగా ఐకానిక్ పట్టణ అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ స్టేషన్ ప్రస్తుతం రోజుకు 60 రైళ్ల నిర్వహణతో సగటున 28,000 మంది ప్రయాణికులకు సేవలను అందిస్తుందని, పునరాభివృద్ధి చెందుతున్నఈ స్టేషన్ ప్రయాణీకుల ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుందని మరియు రైలు వినియోగదారుల భవిష్యత్తు అవసరాలను తీరుస్తుందని ఆయన అన్నారు. రాబోయే సౌకర్యాల గురించి వివరిస్తూ, స్టేషన్‌లో 16 లిఫ్టులు, 8 ఎస్కలేటర్లు, 2 ట్రావెలేటర్లు , బేస్‌మెంట్ పార్కింగ్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సిసిటివి, వై-ఫై, ఫుడ్ కోర్టు, ఫార్మసీ ఒ వైద్య సౌకర్యాలు, దివ్యాంగజన సౌకర్యాలు మొదలైనవి కల్పించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఇంకా, గౌరవ కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 5,454 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించారని పేర్కొన్నారు. కొత్త లైన్లు, డబ్లింగ్, మూడవ లైన్, బైపాస్ లైన్, స్టేషన్ పునరాభివృద్ధి మరియు భద్రతా మెరుగుదల పనులు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు రాష్ట్రంలో రూ. 47,984 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శ్రీ జి. కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 346 కిలోమీటర్లమేర కొత్త లైన్లు మరియు 513 కిలోమీటర్ల డబుల్ లైన్, మూడవ లైన్, నాల్గవ లైన్



మరియు బైపాస్ లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భారతీయ రైల్వే అత్యాధునిక స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ - కవచ్ 3.2 - తెలంగాణ రాష్ట్రంలోని 63 స్టేషన్లను కవర్ చేస్తూ 639 కిమీలకు పైగా రూట్ కిలోమీటర్లకు ఏర్పాటు చేయబడిందని ఆయన చెప్పారు . ఈ సెక్షన్లలో కవాచ్ 4.0 కి అప్‌గ్రేడ్ పనులు జరుగుతున్నాయని, అదనంగా 384 రూట్ కిలోమీటర్లలో కొత్తగా ఈ పనులు సాగుతున్నాయని ఆయన చెప్పారు. బడ్జెట్‌లో ప్రకటించిన ఏడు హై-స్పీడ్ రైలు కారిడార్లలో మూడు అనగా ... హైదరాబాద్ - చెన్నై వయా విజయవాడ, హైదరాబాద్ - బెంగళూరు వయా మహబూబ్ నగర్, మరియు హైదరాబాద్ -- పూణే తెలంగాణకు సంబంధించి ఉన్నాయని ఆయన తెలియజేశారు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్.ఎస్.పి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సందీప్ జైన్ మీడియాకు వివరించారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి

## పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి 05 నిర్భయవార్త రిపోర్టర్. విద్యార్దులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్డులు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం, కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని హితబోద చేస్తూ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధికమిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆర్యోగంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఏల్లిశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి, అధికారులు, పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో (హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్) 2026-27 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వి. శ్రీనివాస్ తెలిపారు.

ముఖ్య సమాచారం:

అర్హత: 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు (8-9 ఏళ్లు).మండల స్థాయి ఎంపికలు: మార్చి 13 మరియు 15 తేదీల్లో నిర్వహించనున్నారు.ఎంపిక విధానం: ఫిజికల్ టెస్టులు (పరుగు, జంప్, త్రో మొదలైనవి) మరియు వైద్య పరీక్షల ఆధారంగా మూడు అంచెల్లో (మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి) ఎంపికలు ఉంటాయి.మొత్తం సీట్లు: 120 (బాలురు 60, బాలికలు 60).దరఖాస్తు విధానం: ఆసక్తి గల వారు మార్చి 12 లోపు్స్త్రంర్.వశ్రీఖఅస్త్రుఖఖ. స్త్రశీజ.ఱఅ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలి.పూర్తి వివరాలకు జిల్లా క్రీడా శాఖ అధికారులను సంప్రదించాలని ఎంఈఓ సూచించారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి**
**కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**సిరిసిల్లలో పలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**





కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పందరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, హౌమున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.


# రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్లు

కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05: రాజన్న సిరిసిల్ల పట్టణ సీఐ గా నెమ్మని శ్రీనివాస్....జిల్లా డీ సి ఆర్ బీ (ఱజ=దీ) లో ఉన్న కదిర నాగేశ్వరరావును సిరిసిల్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బదిలీ.. సిరిసిల్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న మొగిలిని డిసిఆర్బికి బదిలీ.. కరీంనగర్ పిసిఆర్ (ూజ=) లో పని చేస్తున్న ఓదెల వెంకటేశ్ ను ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్గా జనరల్ ఆఫ్ పోలీస్ ఐజీపీ, ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారి

# అసోంలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

**డబుల్ ఇంజన్ సర్కార్ తో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోయింది!: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**






కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : నిర్భయవార్త ప్రతినిధి :మార్చి 05 : కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిశారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లోనూ పురోగతినరేంద్రమోదీ ప్రభుత్వ ప్రోత్సాహంవల్లే ఇదంతా సాధ్యమైందన్న అసోం అధికారులు. క్రైం రేట్ తగ్గడంతోపాటు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందని వెల్లడిగౌహతి లోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్. నేడు అసోంలోని దిమాహోసావో జిల్లాలోని మారు మూల ప్రాంతాల్లో పర్యటించనున్న బండి సంజయ్.అస్సోం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రాయోజిత సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు వేగవంతంగా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గత ఐదేళ్లలో అస్సోంలో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిందని, దాదాపు 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి అందిస్తున్న సహాయ పునరావాస కారక్రమాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల వివరాలపైనా కేంద్ర మంత్రి ఆరా తీశారు. గత ఐదేళ్లలో ఒక్క చిన్న ఫిర్యాదు కూడా లేకుండా ఏకంగా 1 లక్షా 51 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ వెల్లడించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటి వరకు దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందన్నారు. ఒక్క సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుతోనే 27 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏటా వృద్ధి రేటు పెరుగుతోందని, అదే సమయంలో క్రైం రేటు తగ్గుతోందని, కేంద్రం నూతనంగా అమలు చేస్తున్న క్రిమినల్ చట్టాల అమలులతోనూ ముందంజలో ఉన్నట్లు వివరించారు. మైనింగ్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలో అసోం నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ సిబ్బంది పనితీరులోనూ ఎంతో మార్పు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలవల్లే అస్సోం రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు అస్సాం రాష్ట్ర రాజధానిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర అతిథి గ్రుహంలో సమీక్ష నిర్వహించారు రాష్ట్రంలోని దిమాహసావో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తొలుత అసోంలో కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై రెండు గంటలకుపైగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ, డీజీపీ హర్మీత్ సింగ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందార్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించడంతోపాటు ఆయా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని తెలిపారు. ముఖ్యంగా హోం, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు మరియు తాగునీటి రంగాల్లో అస్సాం రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. విద్య, పోషణ అభియాన్ నిధులు, వృత్తి విద్యలో అసెస్మెంట్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం గౌహతిలోని ప్రసిద్ధ శక్తి పీఠమైన కామాఖ్య దేవి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకుని ఆలయ పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. కాగా బండి సంజయ్ శుక్రవారం గౌహాతి నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి దిమా హసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు తీరు తెన్నులను ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

# శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

**మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి- ఆచార్య ఉమేశ్**
**సమతుల్యమైన జీవనశైలి అవసరం- డా. నయని**




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 :ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో బాలికల కోసం ఆరోగ్య అవగాహన కార్యక్రమం, మహిళా సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వివో లైఫ్ సైన్సస్ ఉ సన్రైజ్ హాస్పిటల్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ నయని ఇంజమూరి






మాట్లాడుతూ తమ ఆరోగ్యం మహిళలు అత్యంత జాగరుకతతో ఉండాలని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, హార్మోన్ సమతుల్యత లేకపోవడం వలన శరీరంలో జీవక్రియ సంబంధ సమస్యలను కలగ చేస్తుందని,దీనివలన జీవనశైలిలో మార్పులు వస్తాయని వీటితో మహిళలకు అనేక రకాల రుగ్మతలు వస్తాయని ఇలాంటి ఆరోగ్య ప్రమాదాలను అరికట్టుకోవడానికి తక్షణమే వైద్యులను సంప్రదించాలని చిన్న మార్పులతో జీవనశైలిని మార్చుకోవచ్చని సమతుల్యమైన ఆహారంతో ఇలాంటి ప్రమాదాలను జయించవచ్చని తెలిపారు.ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థినుల ఆరోగ్యం కొరకు విశ్వవిద్యాలయం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని నొక్కి చెప్పారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య. పి సతీష్ కుమార్, ఓ ఎస్ డి టు విసి డాక్టర్ డి . హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి, మహిళా సెల్ డైరెక్టర్ డాక్టర్ వి.నమ్రత, వార్డెన్లు సావిత్రి, జయంతి, సంధ్య సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# 99.రోజులు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అన్ని వయస్సు ల వారికి ఆరోగ్య పరీక్షలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. డాక్టర్,ఎం . రజిత**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05: గురువారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.రజిత రాజన్న సిరిసిల్ల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"99 రోజుల ఆరోగ్య కార్యక్రమంల భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు , జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎస్ రజిత మాట్లాడుతూ అన్ని వయస్సుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక చేయడం జరిగిందని, అన్నారు నిర్దేశిత రోజులలో నాలుగు దశలలో నిర్వహించడం జరుగుతుంది. మొదటి దశలో మార్చి 6 నుండి మార్చి 31 వరకు గర్భిణీలకు వృద్ధులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, ఆర్బిఎస్కె బృందాలు, ఇతర వైద్య సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు , తల్లులకు అందవలసిన పోషకాహారము, వ్యాధినిరోధక టీకాల, అవగాహన కల్పించడంతోపాటు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లపై ఆరోగ్య పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణుల ప్రసూతి స్త్రీ రోగనిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, నేత్ర, కీళ్ల ఎముకల, దంత వైద్య నిపుణులతో పాటు జనరల్ మెడిసిన్ వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని ఆరోగ్య మహిళా దినోత్సవం మార్చి 8 , సందర్భంగా గర్భాశయ క్యాన్సర్ రాకుండా స్త్రీలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా 2 రెండవ దశ: ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు 30 ఏళ్ల పైబడిన వారందరికీ మధుమేహము, రక్తపోటు, క్యాన్సర్ సంబంధిత వ్యాధులు, చెవి ముక్కు గొంతు, నేత్ర వైద్య నిపుణులు, ఇతర వ్యాధుల చికిత్స అందించి మందులు ఇవ్వడం జరుగుతుందని,3 దశలో ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సంక్రమణ వ్యాధులైన క్షయ వ్యాధి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు, వడదెబ్బ నివారణ రక్షణ కొరకు అవగాహన చికిత్స అందజేస్తారని. 4 నాలుగవ దశలో 16 మే నుంచి జూన్ 12 వరకు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆహార భద్రత

## శనివారం రోజు న్యాయ నిర్మాణ్ భవన్ కు శంకుస్థాపన

### అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు




కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05: సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి శ్రీకారం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేది శని వారం ఉదయం 10 గం.లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ వెల్లడించారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి శ్యామ్ కోసి, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.


## వేములవాడలో లాడ్జిలపై పోలీసుల నిఘా...

### నిర్వాహకులకు కఠిన హెచ్చరికలు జారి. స్పష్టమైన ఆదేశాలు అతిథుల పూర్తి వివరాలు నమోదు చేయాలి...



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 : సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని లాడ్జ్‌లు మరియు వసతి గృహాల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో లాడ్జ్‌లు, గెస్ట్ హౌస్‌ల నిర్వాహకులతో టౌన్ పోలీస్ స్టేషన్‌లో పట్టణ సిఐ వీరప్రసాద్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రతా పరమైన అంశాలు చట్టపరమైన బాధ్యతలపై నిర్వాహకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి లాడ్జ్‌లో బస చేసే అతిథుల పూర్తి వివరాలను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను పరిశీలించి వాటి ప్రతులను భద్రపరచాలని సూచించారు. భద్రతా దృష్ట్యా లాడ్జ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రికార్డింగ్స్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే 18 సంవత్సరాల లోపు మైనర్లకు తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకులు లేకుండా గదులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. లాడ్జ్ గదులు మరియు ప్రాంగణంలో మద్యపానం పూర్తిగా నిషేధించాల్సిందిగా ఆదేశించారు. నిబంధనలు, నిషేధాలు మరియు పోలీసు సూచనలకు సంబంధించిన బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. పోలీసుల సూచనలు,చట్టపరమైన నిబంధనలు ఎవరైనా ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం లాడ్జ్ నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని తెలిపారు.

## క్రీడా పాఠశాలల ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05 : క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఆవిష్కరించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణా రాష్ట్రం లోని వివిధ క్రీడల పాఠశాలలు: హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరంలో 4.వ తరగతిలో ఆసక్తి గల బాలబాలికలు ప్రవేశము లేదా అడ్మిషన్ పొందే వివరాలతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05:గ్రామపంచాయతీ యూనియన్ హుజురాబాద్ మండల కమిటీ సమావేశం, ఆకునూరి సుధాకర్ అధ్యక్షతన స్థానిక హుజురాబాద్ హమాలీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని, ఎన్నికలకు ముందు తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా కార్మికుల అకౌంట్లో వేస్తామని చెప్పి చెప్పిన మాటలు నేటికీ అమలు కాలేదని రెండు సంవత్సరాల కాలం పూర్తయినప్పటికీ, పంచాయతీ కార్మికులకు గతంలో ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి నేరుగా వేతనాలు చెల్లించిందని, ఇప్పుడు కార్మికుల వేతనాలు గ్రామపంచాయతీ పాలకవర్గాలే చెల్లించాలని రెండో తారీఖు నాడు పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ నుండి సర్క్యులర్ జారీ చేయడం ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామపంచాయతీలో ఉండేది అరకురానిధులే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి పంచాయతీలకు నిధులు సక్రమంగా కేటాయించపోగా కేంద్రం ఇచ్చే నిధులనుండే, పంచాయతీలలో అభివృద్ధి పనులు వివిధ ఖర్చులు మరియు కార్మికుల వేతనాలు చెల్లించాలంటే పంచాయతీలకు బడ్జెట్ సరిపోదని, ఇప్పటికే అనేక పంచాయతీలలో గత సర్పంచులు కార్యదర్శులు వివిధ రకాల ఖర్చులకోసం నిధులు ఖర్చుపెట్టి ఉన్నారని అట్టి బకాయి నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోగా 15 ఫైనాన్స్ నిధులను ఉండే చెల్లించాలని, అనడం కార్మికుల జీతాలు ఇవ్వకపోవడం బాధ్యతరాహిత్యం అన్నారు. దీనిపై దశలవారీగా కార్మికులను ఐక్యం చేసి ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే ఒక్కొక్క గ్రామపంచాయతీలో మూడు నెలల బకాయి జీతాలు ఉన్నాయని, ఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికులకు ఎనిమిది నెలలు 12 నెలలు కూడా వేతనాలు పెండింగ్ ఉన్నాయని ఇలాంటి సందర్భంలో స్థానిక పాలకుల వేతనాలు చెల్లించాలని నిర్ణయం సరైంది కాదని కార్మికులను బానిసత్వం లోకి నేట్టే నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బిక్షపతి,కమిటీ సభ్యులు, మాడుగుల ఉమా, ఎల్లయ్య, మంద లక్ష్మి, ఇమ్మడి రాజు, ఎడ్ల శ్రవణ్, అరవిందు, తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" పకడ్బందీగా అమలు చేయాలి

### అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలి

### ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు కార్యక్రమాలు

### ఈ నెల 12 వ తేదీన సర్పంచ్, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు శిక్షణ

### కలెక్టర్ గరిమ అగ్రవాల్





కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో నిర్భయవార్త ప్రతినిధి :, మార్చి 05 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" పై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. మండల అధికారులు తమ పరిధిలోని హౌసింగ్, పీఆర్, ఆర్ అండ్ బీ, సెస్ ఏఈలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, మండల వైద్యాధికారులు, ఎస్ హెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై చర్చించాలని, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి ప్రజాప్రతినిధులను ఆయా కార్యక్రమాలకు ఆహ్వానించి సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 12 వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ ల సర్పంచులు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు సభ్యులు, చైర్మెన్లకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై శిక్షణ ఉంటుందని వెల్లడించారు. ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న పథకాలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఐదు దశలో కార్యక్రమాలు

ఏప్రిల్ 2 (మొదటి దశ)

గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ

ఏప్రిల్ 16 (రెండో దశ)

మండల స్థాయిలో కార్యక్రమాలు

మే 2 (మూడో దశ)

నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు

మే 22 (నాలుగో దశ)

జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు

జూన్ 2 వ తేదీ (ఐదో దశ)

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. గ్రామ సభ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలో చేపట్టనున్న పనులు, యాక్షన్ ప్లాన్, లక్ష్యాల వివరాలు వెల్లడించారు. వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలు

పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల పరిష్కరణ

పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

ఆరోగ్యం

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

అరైవ్ అలైవ్

హోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

సంక్షేమం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

శిశు భద్రత, రక్షణ – "డ్రగ్స్‌కు నో చెప్పండి"

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

వ్యవసాయం

వ్యవసాయం, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యంలో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

విద్య

విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

యువజన, క్రీడలు

యువజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

మహిళలు

మహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

పర్యావరణం

అటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వవించబడుతుంది. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీపీవో షరీఫుద్దిన్, జిల్లా వైద్యాధికారి రజిత, హౌసింగ్ పీడీ సాజిద్, డీ టీఓ లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోష్ కమిషన్ వేసినప్పుడే కేసీఆర్ ఎందుకు కోర్టుకెళ్లలేదు?

### హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వాదనలు

### సుదీర్ఘ వాదనలపై ధర్మాసనం మరోసారి అసంతృప్తి

హైదరాబాద్, మార్చి 5 ప్రజా వ్యవస్థ : కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్ సహా నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం కూడా హైకోర్టులో వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్‌తో పాటు మరో ఇద్దరు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదనలు కొనసాగిస్తూ ప్రాజెక్టు గురించి అన్ని విషయాలూ కేసీఆర్‌కు తెలుసని, అయినా ఈ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు కమిషన్ వేసినప్పుడు వెంటనే దానిని కోర్టులో సవాల్ చేశారని గుర్తుచేశారు. కానీ కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పూర్తిస్థాయి నివేదిక ఇచ్చే వరకు కేసీఆర్ వేచిచూశారని, కమిషన్ ఏర్పాటుపై కోర్టుకు వెళ్లలేదని చెప్పారు. కేసీఆర్ తన ప్రమాణపత్రాల్లో ఎక్కడా సాక్షులు చెప్పిన వాంగ్మూలాలు తనకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని పేర్కొనలేదని అన్నారు. క్రాస్ ఎగ్జామినేషన్ అవకాశం కోరలేదని పేర్కొన్నారు. నివేదిక ఇచ్చిన తర్వాత కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 8–బీ, సెక్షన్ 8–సీ నోటీసులు ఇవ్వలేదనడం సమంజసంకాదన్నారు. ప్రభుత్వం తరఫున మరో సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్‌రెడ్డి వాదిస్తూ.. ఘోష్ కమిషన్ ప్రభుత్వంలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియపై ప్రధానంగా దృష్టిసారించిందని చెప్పారు. అయితే కేవలం నలుగురు మాత్రమే హైపర్ సెన్సిటివ్‌గా వ్యవహరిస్తూ హైకోర్టుకు వచ్చారని పేర్కొన్నారు. వారు కూడా నివేదికలో విధానపరమైన లోపాలు ఉన్నాయంటూ వ్యతిరేకిస్తున్నారే తప్ప.. ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను, అధిక ఖర్చులను, ఖజానాకు నష్టం జరిగిన విషయాలపై అభ్యంతరం చెప్పడం లేదని తెలిపారు.

ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదిస్తూ.. పిటిషనర్ స్మితా సబర్వాల్ ఎవరో చెప్పి పంపించినట్లుగా కమిషన్ ఎదుటకు వచ్చారని, తప్పించుకునే రీతిలో సమాధానాలు ఇచ్చారని తెలిపారు. వివిధ విభాగాల మధ్య ఫైళ్ల కదలికపై, జీవోలు, నిధుల విడుదలపై ప్రశ్నలు అడిగినప్పుడు తనకు ఏమీ తెలియదని సమాధానాలు ఇచ్చారని అన్నారు. తెలియని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు ఆమె సమయం కూడా కోరలేదని.. పైగా ఇంకా ఏమైనా సమాచారం కావాలంటే మళ్లీ హాజరవుతానని కూడా చెప్పారని వివరించారు. సుదీర్ఘంగా వాదనలు సాగడంపై మరోసారి ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. తదుపరి విచారణను ఈనెల 12కు వాయిదా వేస్తూ ఆరోజు వాదనలు పూర్తికావాలని ఆదేశించింది. మరో వాయిదా ఇవ్వబోమని స్పష్టం చేసింది.

# నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**ఎగ్గాం గ్రామ శివారులో రెండు ట్రాక్టర్ల పట్టివేత సరిహద్దుల్లో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, 24 గంటల పర్యవేక్షణ**




నిర్మల్ జిల్లా నిర్భయవార్త ప్రతినిధి :మార్చ్ 5: నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా లేదా నిల్వ జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా బాసర, సారంగాపూర్ సరిహద్దుల్లో అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, అక్కడ 24 గంటల పాటు నిరంతర పోలీసు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలను నియమించి వాహనాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ చట్టం కింద కూడా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు వినియోగించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, జరిమానాలు విధించడం, లైసెన్సులు రద్దు చేయడం వంటి చర్యలు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజకీయ, ఆర్థిక లేదా సామాజిక ఒత్తిళ్లకు లోనుకాకుండా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం భైంసా రూరల్ పరిధిలోని ఎగ్గాం గ్రామ శివారులో భైంసా రూరల్ ఎస్ఐ సుప్రియ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక ట్రాక్టర్ (నంబర్: ఞా01ూా 6091) ఎటువంటి అనుమతులు, సంబంధిత పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అలాగే సుద్దవాగు ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మరో ట్రాక్టర్ (నంబర్: ూా01జుజ0961) ద్వారా ఇసుక తరలిస్తుండగా గుర్తించారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించినప్పటికీ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వడం, రవాణా చేయడం లేదా అధిక ధరలకు విక్రయించడం వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ఈ దిశగా భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా సూచనల మేరకు కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను జప్తు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడేందుకు ఈ చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి ఇంటిపై దాడి..

**చంపేస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసిన భోగ శ్రావణి**



నిర్భయవార్త ప్రతినిధి :జగిత్యాల బ్యూరో మార్చి 5:జగిత్యాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి ఇంటిపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తనను, తన కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించారని శ్రావణి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. జగిత్యాల పట్టణంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నివాసం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పార్టీలో సస్పెండ్ అయిన కొందరు వ్యక్తులు, మరికొందరు సీనియర్ కార్యకర్తలమని చెప్పుకుంటూ తన ఇంటికి వచ్చి బీభత్సం సృష్టించారని ఆమె ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కుర్చీలు, గ్రీన్ మ్యాట్లను దుండగులు ధ్వంసం చేశారని ఆమె తెలిపారు. ఒక మహిళ అని కూడా చూడకుండా తన ఇంటిపైకి వచ్చి బూతులు తిడుతూ, తనను, తన భర్తను చంపేస్తామని బెదిరించారని జగిత్యాలలో మిమ్మల్ని బతకనివ్వమని హెచ్చరించారనీ పార్టీ కోసం క్రమశిక్షణతో పని చేస్తున్న దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యం ఎటు పోతోంది ప్రశ్నించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సీఐ, ఎస్ఐలు సకాలంలో స్పందించి దాడికి పాల్పడిన వారిని అక్కడి నుండి పంపించి వేశారని శ్రావణి పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయని, వెంటనే కలెక్టర్ మరియు ఎస్పీ స్పందించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# భూలే నాయక్ తండాలో సిమెంట్ రోడ్డు నిర్మాణం

**టీడీపీ సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి**



తనకల్లు మార్చి 5 నిర్భయవార్త ప్రతినిధి :ముండ్ల వారి పల్లిపంచాయతీ భూలే నాయక్ తండ లో కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంట వెంటప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్ వేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయములో రోడ్లు వేసిన పాపన పోలేదు అని గత ప్రభుత్వ పని తీరు పై మండిపడ్డారు. మా ప్రభుత్వం అధికారములోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దే అని అన్నారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం, తెలుగుదేశం అంటే అభివృద్ధి అని అన్నారు. మన ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తూ, నిరంతరం పేదల సేవకు కృషి చేస్తుండన్నారు. ఇటువంటి గొప్ప మనసున్న ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గం లో మనం పుట్టడం ఎన్నో జన్మల పుణ్యం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యమంత్రికి, టీడీపీ నాయకులకు తాండప్రజలు ధన్యవాదములు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తండా ప్రజలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్ రెడ్డి,నాగరాజు,ఇంజనీర్ అమర్నాథ్, ప్రియాంక,రాజ్ కుమార్ నాయక్, కార్యకర్తలు తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెరపడిన ఉత్కంఠ.. రాజ్యసభకు వేం





నిర్భయవార్త ప్రతినిధి :శేరిలింగంపల్లి: తెలంగాణ నుంచి ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ పార్టీ అధిష్ఠానం రెండో అభ్యర్థిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఇప్పటికే ఒక స్థానానికి అభిషేక్ మను సింఘ్వీ పేరును ప్రకటించగా, రెండో స్థానం కోసం నెలకొన్న తీవ్ర పోటీలో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన నరేందర్ రెడ్డికే పార్టీ మొగ్గు చూపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిగా పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆయన అభ్యర్థిత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రతిపాదించగా హైకమాండ్ ఆమోదముద్ర వేసింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనిల్ మీడియాతో మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఎన్నికతో దేశ రాజకీయాల్లో రేవంత్ మార్క్ విలక్షణ రాజకీయాలకు తొలి అడుగు పడిందని,రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**
**వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్**
**నేటి వార్త చౌటుప్పల్ డివిజన్ ప్రతినిధి దోర్నాల గజేంద్ర నేత**



నిర్భయవార్త ప్రతినిధి :చౌటుప్పల్ రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయం (నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్)పై అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్, కౌన్సిలర్లు ఉదరి యాదయ్య, ఆలె శ్రీలత చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దేశీయ విత్తనాలను సేకరించి వాటిని ఉపయోగించాలని సూచించారు. సేంద్రియ పద్ధతిలో రైతు కనీసం 10 గుంటల భూమిలో తన కుటుంబానికి సరిపడా వరి ధాన్యాన్ని పండించుకోవచ్చని తెలిపారు.



పెట్టుబడుల కోసం రసాయనాలపై ఆధారపడకుండా రైతులే జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకుని వాడాలని సూచించారు. రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి దాని బదులుగా వేపపిండి వాడితే వరి పంటలో కంకులు ఒకేసారి రావడంతో పాటు చీడపీడల ఉధృతి తగ్గుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ రైతులందరూ పూర్వ పద్ధతులను అనుసరించి సేంద్రియ వ్యవసాయం చేయాలని కోరారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ మాట్లాడుతూ తంగడపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీసుకుని రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించాలని సూచించారు. పెద్ద కొండూరు గ్రామానికి చెందిన రైతు వాకిటి రజిత గత పదేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష పత్రాలను మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ రైతులు, కృషి సఖీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# రామదండు హిందూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్ల పంపిణి



దమ్మపేట, నిర్భయవార్త ప్రతినిధి : మార్చి 05: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట జడ్పీ పిఎస్ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు రామదండు హిందూ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రామదండు వ్యవస్థాపక అధ్యక్షులు కాసారపు వెంకటరమణ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష ప్యాడ్ల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా 93 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామదశీడు రాష్ట్ర అధ్యక్షులు గిద్ద కొండయ్య,మరియు రామదండు ఉపాధ్యక్షురాలు కొండపల్లి నాగవర్ధిని,ఎం ఇ ఓ జగపతి,గాయత్రి ఆశ్రమం వ్యవస్థాపకులు మూర్తిజి, మేము సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తంబళ్ల రవి,చిన్నంశెట్టి వెంకటేశ్వరరావు,ధారావత్ చెన్నకేశవ,బొంకూరి వీర వెంకయ్య,డొక్కా ప్రకాష్, స్కూల్ హెచ్ఎం మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఆటల పోటీలు



తాండూర్,నిర్భయవార్త ప్రతినిధి :(మార్చి 05) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సంస్థ ఆధ్వర్యంలో తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ లోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో గురువారం సాయంత్రం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. బాల్ ఇన్ బాస్కెట్, త్రో బాల్, మ్యూజికల్ చైర్ పోటీలలో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని ఆడారు. బాల్ ఇన్ బాస్కెట్ పోటీలో బండారి సురేఖ, జే. విమల, త్రో బాల్ పోటీలో సిరికొండ మౌనిక, గోలేటి శైలజ, మ్యూజికల్ బాల్ పోటీలో జే. లావణ్య, కే. మీనా ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలిచారు. విజేతలకు ఈనెల 8 న గోలేటిలో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రధానం చేస్తారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కడప జిల్లా నిర్భయవార్త ప్రతినిధి : మైలవరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు రూరల్ సిఐ భాస్కర్ రెడ్డి ఆదేశానుసారం ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి నిర్వహించారు. వేపరాల, దొమ్మర నంద్యాల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థినీలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తూ మహిళల సాధికారతపై విస్తృత అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ భాస్కర్ రెడ్డి, ఎస్సై శ్యాంసుందర్ రెడ్డి, హెచ్ఎం బాలయ్య, పోలీస్ సిబ్బంది. విద్యార్థినీలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సమగ్ర డీపీఆర్ సిద్ధం


## ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్‌ల నిర్మాణం: మేయర్ మహంకాళి స్వామి



నిర్భయవార్త ప్రతినిధి :మార్చి 05 రామ్ మందిర్ ఏరియా కాశెట్టి శివ గోదావరి ఖని వచ్చే సంవత్సరం జూన్‌లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం ఘాట్‌ల నిర్మాణం, ఇతర అవసరమైన సౌకర్యాల కల్పన కోసం సమగ్ర డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేయనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమం గౌరవ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు వెల్లడించారు. మునిసిపల్ శాఖ, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, కార్పొరేటర్లు మరియు కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలిసి మేయర్ మహంకాళి స్వామి గోదావరిఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు, సింగరేణి ఇన్‌టేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర ప్రాంతాల్లో గోదావరి నదీ తీరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాల సందర్భంగా పుష్కర స్నానానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు రామగుండం ప్రాంతానికి విచ్చేస్తారని తెలిపారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా సకాలంలో పనులు ప్రారంభించి పూర్తిచేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పుష్కరాల కోసం అవసరమైన ప్రతిపాదనలు ఏడాది ముందుగానే సిద్ధం చేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పుష్కరాల ప్రారంభానికి కనీసం ఆరు నెలల ముందే అన్ని సౌకర్యాలు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, డీఈఈలు షాభాజ్, జమీల్, చంద్రమౌళి, టీపీఎస్ నవీన్, నీటి పారుదల శాఖ డీఈ శరత్ బాబు, నాయకులు సింగరేణి శ్రీనివాస్, ఎస్‌కే కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, అంతకుముందు పుష్కర ఘాట్‌ల నిర్మాణానికి సంబంధించి ఎస్‌కే కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్‌ను నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహంకాళి స్వామి పరిశీలించారు.

## శ్రీ అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం



నిర్భయవార్త ప్రతినిధి :మార్చి 05 రామ్ మందిర్ ఏరియా కాశెట్టి శివ : శ్రీ అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం అయిన ఉత్తర నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం ఎన్‌టీపీసీ పీటీఎస్ వైకుంఠపురం లోని హరిహర దేవాలయం ప్రాంగణం లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ రాంపెల్లి వామనశర్మ స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, నైవేద్యం సమర్పించి, హారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దాతలు సి.హెచ్. శ్రావణ్ కుమార్, బి. శ్రీనివాసరావు, ఎం. సంపత్‌రావు గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. హరిహర దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ రాంపెల్లి వామనశర్మ మాట్లాడుతూ, అయ్యప్ప భక్తులకు ఉత్తర నక్షత్ర దినం అత్యంత పుణ్యప్రదమైనదిగా మరియు ఆధ్యాత్మికంగా శక్తివంతమైన రోజుగా భావిస్తారని తెలిపారు. ఈ పవిత్ర దినాన స్వామివారిని ప్రార్థించి ఆత్మశుద్ధి పొందాలని సూచించారు. ప్రతి అయ్యప్ప భక్తుడు ఇంట్లో లేదా దేవాలయంలో అయ్యప్ప అష్టోత్తరం లేదా సహస్రనామ పఠనం చేయాలని, "ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప" అనే దివ్య మంత్రాన్ని 108 సార్లు జపించడం ఉత్తమమని తెలిపారు. అలాగే తులసి దళాలు, పుష్పాలతో అర్చన చేసి దీపారాధన చేయాలని, అప్పం, అరవణ పాయసం వంటి తీపి ప్రసాదాలను సమర్పించాలని చెప్పారు. సాధ్యమైనంతవరకు పేదలకు లేదా చిన్నపిల్లలకు అన్నదానం చేయడం మరింత పుణ్యఫలితాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, దేవాలయం కమిటీ సభ్యులు పి. సంపత్‌రావు, గురుస్వాములు శ్రీధర్, దీక్షిత్ శ్రీనివాస్ స్వామి తదితరులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## గోదావరిఖని వకీళ్ళ రిలే నిరసన దీక్షలు ప్రారంభం

నిర్భయవార్త ప్రతినిధి :మార్చి 05 రామ్ మందిర్ ఏరియా కాశెట్టి శివ :



న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించిన గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తీరును నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభమయ్యాయి మొదటి రోజు దీక్షలు న్యాయవాదులు మార్కాపురి తిలక్ గూడెపు వెంకటేష్ ఎస్ రామకృష్ణ అఖిల్ కుమార్ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బిఆర్ఎస్ నాయకులు ఈ దీక్షకు సంఘీభావం తెలిపారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్ కమిటీ సభ్యులు ముచ్చకుర్తి కుమార్ డి గోపాల్ రెడ్డి శంకర్ రాగం శ్రీధర్ శోభ పులిపాక రాజ్ కుమార్ గాదె శ్రీలత తదితరులు పాల్గొన్నారు జరిగిన ఘటనలను నిరసిస్తూ స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన దీక్ష కార్యక్రమానికి విస్తృత మద్దతు లభించింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదుల వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. మొదటి రోజు దీక్షకు న్యాయవాదుల మిత్రులు, న్యాయవాదులపై జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈ ఉద్యమం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ దగ్ధం

తాండూర్,నిర్భయవార్త ప్రతినిధి :(మార్చి 05) గ్రామ పంచాయతీ చెత్త ట్రాక్టర్ టైర్ కు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టి దగ్ధం చెసిన సంఘన కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కార్యదర్శి లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం. తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీకి చెందిన చెత్త ట్రాక్టర్‌ను డ్రైవర్ ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో చెత్త సేకరిస్తున్న క్రమంలో ఎస్సీ కాలనీలో పెట్టి ఇంటికి వెళ్లిపోయాడు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్ టైర్ కు నిప్పు పెట్టారు. ఆ మంటలను గమనించిన స్థానికులు గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## శిథిలావస్థలో పంచాయతీ భవనం..చెట్ల కింద గ్రామ సభ వివో భవనం నిర్మించాలి...



తాండూర్,నిర్భయవార్త ప్రతినిధి :(మార్చి 05) గ్రామపంచాయతీ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి పైకప్పు పెచ్చులూడుతోంది. దీంతో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులు,అధికారులు శిథిల భవనం లోనే భయం భయంగా పరిపాలన సాగించాల్సి వస్తోంది. ఇది తాండూర్ మండలం మాదారం త్రీఇంక్లైన్ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం పరిస్థితి. గురువారం మాదారం త్రీఇంక్లైన్ సర్పంచ్ చందనల రవి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభను గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో చెట్ల కింద నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పూర్వ కాలంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో పైకప్పు పెంచులూడుతుండడం. ఎప్పుడు ఏంజరుగుతుందో అని నిత్యం భయం భయంగా గడుపుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ, వివో భవనాల నిర్మాణ కోసం గత ఆగస్టు నెలలో అధికారులు, నాయకులు భూమి పూజ చేశారని అన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ పేరుతో అధికారులు ప్రారంభించడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ, వివో భవన నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతపురి మల్లీశ్వరి మరియు వార్డ్ సభ్యులు చందనాల లత, గొర్లపల్లి కమలాకర్, వాసల అనిల్ కుమార్, వాసల సాయి కుమార్, కుర్సెంగ తిరుపతి, కార్యదర్శి తౌఫిక్ పాల్గొన్నారు.

## అభ్యుదయ యువజన సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మార్చి 05నిర్భయవార్త ప్రతినిధి :హయత్ నగర్ అనుమగల్ లో మొత్తం 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అభ్యుదయ యువజన సంఘం భవన నిర్మాణ పనుల్లో భాగంగా నేడు మొదటి అంతస్తు స్లాబ్ పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత మరియు స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా అభ్యుదయ యువజన సంఘం భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. మొత్తం 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనం భవిష్యత్తులో యువత సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందని చెప్పారు. పనులు నాణ్యతతో మరియు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చారు. అలాగే స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని,ఈ భవనాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, స్థానికులు గంగాని నగేష్, బోడ యాదయ్య, జయ ఈశ్వర్, గంగాని లక్ష్మయ్య, బోడ శ్రీరాములు, బోడ అశోక్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

### పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహుకరణ




నిర్భయవార్త ప్రతినిధి :రాయికల్ మార్చి 5:రాయికల్ మండలం భూపతిపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని తరగతి ఉపాధ్యాయులు వేణుగోపాల్, వంశీధర్ రావు పర్యవేక్షణలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ మాట్లాడుతూ... విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కాలేజీ విద్యలో ట్రిపుల్ ఐటీ,విద్యా ట్రస్టులు, కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు తమకు బోధించిన ఉపాధ్యాయులకు గుర్తుగా మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంలో పాఠశాలలో జాతీయ పండుగలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు కలిసి సుమారు రూ. 10 వేల విలువైన రెండు సౌండ్ సిస్టమ్ బాక్సులను కొనుగోలు చేసి, వాటిని గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,మాజీ పాక్స్ చైర్మన్ ముత్యంరెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, గుర్రం మహేందర్,మహేందర్ గౌడ్,ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, సహబజ్ హుస్సేన్,సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్, పుష్పలత,భవాని, శైలజ, సరోజన, వంశీధర్ రావు, కమారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



NOTICE REGARDING LOST CERTIFICATE(S) OF

Company Name: WHEELS INDIA LTD

Company Address: 21 Pattulos Road, Chennai, Tamil Nadu, 600002

I/We POLAVARAPU RAMACHANDER S/P G Krishna Murthy Age 68 Years Residing at FLAT NO: A-807 ABSL SPRINGS BESIDE MIND SPACE POCHARAM VTC SECUNDERABAD 500088, the registered share holder of the company hereby give notice that the share certificate(s) in respect of the said shares have been lost and I have applied to the Company for issue of duplicate certificate(s) Further, the said shares have been transferred to IEPF Authority, as the dividend amount remained unpaid.

Any person having any objection/ctaim in respect of the said shares should lodge such claims with the Company at its above referred address within 15 days from this date, else the Company will endorse to the IEPF Authonty for releasing the said shares from their demat a/c to my/our demat account, without insisting for production of the original share certificates

| Folio No | Certificate No | Distinctive Numbers | | No. of Shares |
|---|---|---|---|---|
| | | From | To | |
| 00002321 | 414 | 1803711 | 1803810 | 100 |
| 00002321 | 10152 | 4846611 | 4846660 | 50 |
| 00002321 | 10153 | 4846661 | 4846685 | 25 |
| 00002321 | 23470 | 9507484 | 9507533 | 50 |
| 00002321 | 23471 | 9507534 | 9507583 | 50 |
| 00002321 | 23742 | 9507584 | 9507633 | 50 |
| 00002321 | 23473 | 9507634 | 9507683 | 50 |
| 00002321 | 23474 | 9507684 | 9507708 | 25 |

Date: ................................................................

Place...............................................................

P Ramachander

POLAVARAPU RAMACHANDER

Name of the share holder

# సినిమా సిత్రం

## మీనాక్షి దూకుడు

**టాకీస్:** ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన డెహ్రాడూన్ భామ మీనాక్షి చౌదరి. ఇవాళ తన 29వ పుట్టిన రోజు జరుపుకొంటున్న ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. 1997 మార్చి 5న జన్మించిన ఆమె మొదట చదువులో ప్రతిభ కనబర్చుతూ పంజాబ్‌లోని నేషనల్ డెంటల్ కాలేజీలో దంతవైద్య విద్య పూర్తి చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా ఉండి రాష్ట్రస్థాయి ఈత, బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతగా నిలిచారు. అనంతరం అందాల పోటీల్లో పాల్గొని 2018లో మిస్ గ్రాండ్ ఇండియా కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఆ తరువాత ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ముందుగా వెబ్ సిరీస్‌లలో నటించారు. 2021లో సుశాంత్ నటించిన 'ఇచ్చట వాహనాలు నిలుపరాదు' చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలో ప్రవేశించారు. తరువాత 'గుంటూరు కారం', 'సంక్రాంతికి వస్తున్నాం', ఇటీవల విడుదలైన 'అనగనగా ఒక రాజు' వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం నాగచైతన్యతో 'వృషకర్మ' చిత్రంలో నటిస్తోంది.



## ఉగాదికి ఉస్తాద్ ఊచకోత



**టాకీస్:** హరీశ్‌శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం ఉస్తాద్ భగత్‌సింగ్. మార్చి 26న రిలీజ్ కావాల్సిన ఈ మూవీ కాస్త ముందుగానే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత అంటూ మేకర్స్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. యశ్ టాక్సిక్ మూవీ వాయిదా పడటంతో.. వరుసగా వచ్చే లాంగ్ వీకెండ్లు, దాదాపు రెండు వారాల పాటు ఉండే సెలవుల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లు. ఇందులో పవన్ పోలీస్ ఆఫీసర్‌గా స్టైలిష్‌గా కనిపించనున్నాడు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.

## మార్చి 13న ఓటీటీలోకి

**టాకీస్:** రవితేజ, డింపుల్ హయాతి, అశికా రంగనాథ్ హీరోహీరోయిన్లుగా నటించిన సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యింది. ఈ సినిమా ఇప్పటి వరకు ఓటీటీ స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ లో విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది.



Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197